మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

సోమవారం 1 జనవరి 2024 పేజీలు 8

# సీఎం, డిప్యూటీ సీఎంలను కలిసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

## ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం డిప్యూటీ సీఎం





**రాజాపూర్, మేజర్ న్యూస్ :** జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ఆదివారం తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకొని వారిని కలిసిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇచ్చిన మాట తప్పను

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట తప్పనని అన్నారు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం వీరన్న పేట ప్రజలు ఏర్పాటు చేసిన సన్మాన సభలో పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు హామీలు ఇచ్చి మోసం చేసింది, ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ప్రయత్నం కూడా చేయలేదు. దాని వల్ల నష్టపోయింది కేవలం ప్రజలు మాత్రమే అని ఆయన చెప్పారు. పెద్ద పెద్ద చదువులు చదివిన మన బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వకుండా కాలయాపన చేసి వారి భవిష్యత్తు నేడు అయోమయం గా మార్చింది గత ప్రభుత్వం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట మీద నిలబడేది అని, అందుకే ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు అందిస్తాం అని, వాటి అమలు కోసం ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన అభయ హస్తం పేరు తో ప్రజల నుంచి వివరాలు స్వీకరించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. రైల్వే గేట్ తరువాత అభివృద్ధి మందగించడం వల్ల ప్రజలకు నష్టం జరుగుతుంది అని ఆయన చెప్పారు కాబట్టి, రైల్వే గేట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం వారి తో చర్చించి, దానిపైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే వీరన్న పేట లోని డంపింగ్ యార్డ్ ప్రధాన సమస్య కాబట్టి వీలైనంత త్వరగా డంపింగ్ యార్డ్ ను పట్టణానికి దూరంగా తరలిస్తాం అని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యం విద్య వైద్యం, అందులో భాగంగా వీరన్న పేట లో బస్తి ధావఖాన అన్ని వసతులతో ఏర్పాటు చేస్తాం, మహబూబ్ నగర్ విద్యార్థులకు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసి వీలైనంత త్వరగా ఇంజనీరింగ్ కళాశాల ను అందుబాటులో తేవడం జరుగుతుంది అని ఆయన చెప్పారు. అనంతరం వీరన్న పేట వాసులు ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మగ్బూల్, ఎన్ పి వెంకటేష్, సాదుల్లా, ఖలీల్, అన్వర్, ఖలీం, అసాద్, హఫీస్, బిలాల్, జలీల్ అక్తర్, ఆజ్మత్ అలి , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ పురోగమనానికి యువత వికాసానికి విజ్ఞానమే మూలం

## భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి జూపల్లి



**పానగల్ (మేజర్ న్యూస్ ):–** దేశ పురోగమనానికి యువత వికాసానికి విజ్ఞానమే మూలమని, వ్యక్తి కానీ కుటుంబం కాని జ్ఞానాన్ని సంపాదించుకుంటేనే ఆ వ్యక్తికి, గ్రామానికి వికాసముంటుందని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వనపర్తి జిల్లాలోని మాధవరావు పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని విగ్రహ దాత ప్రభుత్వ ఉపాధ్యాయుడు కేతేపల్లి గ్రామానికి చెందిన చిన్న నరసింహ, స్థానిక సర్పంచ్ బోరెల్లి సునీత రామచందర్ లతో కలిసి మంత్రి జూపల్లి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి జూపల్లి కృష్ణారావు మాట్లాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితమే ప్రపంచ దేశాలకు ఆదర్శమని అలాంటి గొప్ప వ్యక్తి విగ్రహాన్ని మాధవరావుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసుకోవడం విగ్రహ దాతగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు చిన్న నరసింహ ముందుకు రావడం అభినందనీయమన్నారు, భారత రాజ్యాంగన్ని రచించి మనందరికీ ఎన్నో హక్కులు కల్పించిన బాబా సాహెబ్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ విద్యపై దృష్టి పెట్టాలన్నారు, చదువు రాని వారికి చదువు నేర్పేందుకు గంట సమయాన్ని ప్రతి ఒక్కరూ కేటాయించాలని మంత్రి జూపల్లి ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు. పానగల్ మండలంలోని గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సభాధ్యక్షులు వెంకటయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి కేతేపల్లి రవి, మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, నాయకులు గోవర్ధన్ సాగర్, జయ రాములు సాగర్, పుల్లారావు, భాస్కర్ యాదవ్, కేతేపల్లి విష్ణు, బ్రహ్మయ్య, చిన్న బాలరాజు, వెంకటయ్య యాదవ్ వాల్మీకి నాయుడు, లక్ష్మయ్య నాయుడు, వెంకటస్వామి బొట్టు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాఫియాకు అడ్డగా ర్యాలంపాడు గడ్డ

- రెచ్చిపోతున్న ఇసుక మాఫియా
- రాత్రి 11 గంటల నుండి తుంగభద్ర నది నుండి అక్రమంగా ఇసుక తరలింపు
- గత ప్రభుత్వంలో ప్రధాన పత్రిక విలేకరి అన్ని నేను చూసుకుంటానని మాఫియాతో వసుల దంద
- ఎంతటి వారైనా ఉపేక్షించానని ఎస్పీ ఆదేశాలు
- అడ్డగోలుగా ఇసుక డంపింగ్లు
- పోలీస్ రెవిన్యూ కు తెలియకుండా అడ్డగోలుగా నడిపిస్తున్న మాఫియా నాయకుడు





**అల్లంపూర్ మేజర్ న్యూస్ :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లాలో అల్లంపూర్ నియోజకవర్గం అలంపూర్ మండలంలోని తుంగభద్ర నది అవతలి గ్రామంలో ర్యాలంపాడు గ్రామానికి చెందిన ఓ మాఫియా ముఠా కు నాయకత్వం వహిస్తున్న సుల్తానాపురం గ్రామంలో నివాసం ఉంటున్న అనేక దందాలను నిర్వహిస్తూ ఆ దందాలకు నాయకత్వం వహిస్తూ తన ఆగడాలను అరాచకాలను నాకు ఎవరు ఎదురు లేరంటూ తన మాఫియాను మూడు పువ్వులు ఆరుకాయలుగా నిర్వర్తిస్తూ ఎంతటి అధికారులైనా నాకెవ్వరు ఎదురులేరని అధికారులు తన కనుసైగలో ఉన్నారని తన దందాను నిర్వర్తిస్తూ ప్రతిరోజు రాత్రి 11 గంటల సమయంలో తన అనుచరులైన ఇసుక మాఫియా కు సంబంధించిన ట్రాక్టర్లను అల్లంపూర్ తుంగభద్ర నదిలోని ఉన్న ఇసుకను అక్రమంగా మాఫియా నాయకుడు ఫలానా ప్రదేశానికి తరలించాలని తన అనుచరులకు ఆదేశాలు ఇవ్వడంతో తన కింద ఉన్న మాఫియా నాయకులు రాత్రి సమయంలో అడ్డగోలుగా తుంగభద్ర నదిలోనే ఉన్న ఇసుకను తరలిస్తూ ఉన్నారు. మిగతా 2లో

# మహిళలకు.అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

## - ఎమ్మెల్యే జీఎంఆర్ మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం .ప్రజా భవన్.లో దేవరకద్ర మండలానికి సంబంధించిన 69 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ , షాది ముబారక్ చెక్కులను ప్రభుత్వ అధికారులతో కలసి ఆదివారం నాడు గ్రామాల వారీగా మహిళ లకు పంపిణీ చేసారు. అనంతరం. ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ మహిళ సాధికారత కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు, ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన రెండు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని, రాబోయే 100 రోజుల్లో మిగితా గ్యారెంటీలు అమలు చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## మృతురాలి కుటుంబానికి మేఘన్న చేయూత



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ లో నివాసముంటున్న చెప్పుల నాగన్న భార్య ఈరపాగ కిష్టమ్మ నిన్న సాయంత్రం లిఅనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం మండల నాయకులు లివనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన కుటుంబానికి మేఘన్న చేయూత క్రింద ఆర్థిక సాయం చేయవలసిందిగా లిఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి నాయకులను ఆదేశించడం జరిగింది. మరణించిన కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ రంగాపూర్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జమ్మన్న ఆశన్న మరియు మండల బీసీ సెల్ అధ్యక్షులు రాజా గౌడ్ చేతులు మీదుగా 5000 వేలు ఆర్థిక సహాయం మేఘన్న చేయూత క్రింద అందించడం జరిగింది. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, ప్రభుత్వం తరఫున మరియు పార్టీ తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీ రంగాపూర్ మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి , మండల బీసీ సెల్ అధ్యక్షులు రాజ గౌడ్ మండల ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి జమ్మన్నగారి ఆశన్న , ఎస్సీ సెల్ మండలం కోశాధికారి లిబండారు రంజిత్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు రఘు యాదవ్, తాటిపముల గ్రామ అధ్యక్షులు ఏ కురుమన్నలి, తదితరులు పాల్గొని మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## విశ్రాంత ఉద్యోగులు సమాజ సేవకు సమయం ఇవ్వాలి.

**- విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగులను సన్మానించిన మాజీమంత్రి**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగులు సమాజ సేవకు సమయం ఇవ్వాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సన్మాన సభలో ఆయన పాల్గొన్నారు. ఆర్టీసీ డిపార్ట్ మెంట్ లో ఏడీసీ గా ఉద్యోగ విరమణ చేసిన కావలిసాయన్న, భాగ్యమ్మ దంపతులను నిరంజన్‌రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సాయన్న ఇప్పటి వరకు కుటుంబ ఉన్నతి కోసం కృషి చేశారని ఇక నుంచి సమాజ సేవకు తన సమయాన్ని కేటాయించాలన్నారు. వారి శేష జీవితం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలుతో వుండాలన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ వాకిటిశ్రీదర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, రాకేష్, వేణుగోపాల్, నీలస్వామీ, ప్రేమ్ కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన మాగనూర్ మండల ప్రజా ప్రతినిధులు




**మాగనూరు మేజర్ న్యూస్ :** ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఆదివారం రోజు మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి గారిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు . ఎంపీపీ శ్యామలమ్మ . జడ్పీటీసీ వెంకటయ్య . సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి , ఎంపీటీసీ లు ఎల్లారెడ్డి. తిపయ్య. సుదర్శన్ గౌడ్. శ్యామలదేవి. సర్పంచులు అశోక్ గౌడ్. మల్లారెడ్డి. రాజు, నారాయణ. . అమ్మపల్లి నర్సింహా. వడ్వట్ నరసింహులు , మంజుల రాఘవేంద్ర. తార మారుతీ. మందిపల్లి అశోక్. కొల్పూర్ శ్రీధర్ రెడ్డి. కొల్పూర్ సంతోష్ మధుసూదన్ రెడ్డి , రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మాఫియాకు అడ్డగా ర్యాలంపాడు గడ్డ

(మొదటి పేజీ తరువాయి)







అక్రమంగా తీసుకొని తరలిస్తున్న కిందిస్థాయి మాఫియా తమకు ఏ అధికారి ఎదురు వచ్చిన మాకు ఎలాంటి భయం లేదని అంత రేలంపాడు సుల్తానాపురం గ్రామాలకు చెందిన ప్రధాన మాఫియా నాయకులే చూసుకుంటారని కిందిస్థాయికి చెందిన మాఫియా నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారు. ప్రధాన ఇసుక మాఫియా నాయకుడు తన ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా మూడు పువ్వులు ఆరు కాయలుగా తుంగభద్రా నదిలోని ఉన్న ఇసుకను తవ్వేయడంతో వేలంపాడు సుల్తానాపురం గ్రామాలకు చెందిన ఆ మాఫియా నాయకులు లక్షలు సంపాదన ధ్యేయంగా ఎంచుకొని తమకు ఎవరు ఎలాంటి అడ్డు రాకుండగా అధికారులను మేము చూసుకుంటామని తమ కింది స్థాయి మాఫియాకు ధైర్యం చెబుతూ తుంగభద్ర అన్నది నుండి అల్లంపూర్ తోపాటు వివిధ గ్రామాలకు రాత్రి సమయంలో ఇసుకను యదేచ్ఛగా మాఫియా కొనసాగిస్తున్నారు. ఈ మాఫియా పై జిల్లా సంబంధిత అధికారులు ఎవరు అరికట్టలేరా అని ర్యాలంపాడు అల్లంపూర్ గ్రామాలకు చెందిన ప్రజలు చర్చించుకుంటున్నారు. మాఫియాకు అడ్డా ర్యాలంపాడు గడ్డ... జోగులాంబ గద్వాల జిల్లాలోని అల్లంపూర్ మండలం పరిధిలోని తుంగభద్ర నది అవతల ఉన్న ర్యాలంపాడు గడ్డలో మాఫియాకు అడ్డగా నిలయమైంది. మాఫియా తన ఆగడాలను ర్యాలంపాడు గడ్డగా ఎంచుకుంది. ర్యాలంపాడు సుల్తానాపురం గ్రామాలకు చెందిన మాఫియా నాయకులు తమ ఆగడాలకు అడ్డంగా ఎంచుకున్నారు. అల్లంపూర్ తుంగభద్ర నదిలోని ఉన్న ఇసుకను తోడైయ్యడానికి మాఫియాను తను తను సైగలలో ఉంచుకొని ప్రభుత్వానికి ఉన్న ఆదాయాన్ని కొల్లగొట్టడానికి రాత్రి సమయంలో మాఫిను అడ్డంగా పెట్టుకుని అల్లంపూర్ ర్యాలంపాడు సుల్తానాపురం గ్రామాలకు చెందిన మాఫియా నాయకుల ట్రాక్టర్లను ప్రతిరోజు తుంగభద్రా నదిలో ఇష్టానుసారంగా నదిలోని ఉన్న ఇసుకను తవ్వేస్తూ ఒక్కొక్క ట్రాక్టర్ నుండి వేల రూపాయలు వసూలు చేస్తూ అక్రమంగా ఇసుకను ఆ మాఫియా నాయకుడు అక్రమంగా సంపాదిస్తున్నారని ఆరోపణలు దండుగా వెల్లువెత్తుతున్నాయి. గత ప్రభుత్వంలో ఉన్న ఓ ప్రధాన విలేకరి మాఫియాతో వసుళ్ళ దందా అల్లంపూర్ ర్యాలంపాడు గ్రామాలకు చెందిన తుంగభద్ర నదులు ప్రతిరోజు రాత్రి అక్రమంగా ఇసుక దందా ఓ మాఫియా నాయకుడు ఏదేచక కొనసాగిస్తున్నాడు. ఈ మాఫియా నాయకుడు గత కొన్ని నెలలుగా గత ప్రభుత్వంలో ఉన్న ఓ ప్రధాన పత్రిక విలేకరి తో పరిచయాలు ఏర్పాటు చేసుకుని ఎవరు అడ్డు అదుపు రాకుండగా ఆ ప్రధాన విలేకరితో అతనికి అమ్మెమ్మలు ముట్టజపుతూ ఎవరు అడ్డు రాకుండా పత్రికలలో మాఫియా గురించి నిజాలు నిర్భయంగా రాయకుండా అతని ఆదేశాలతో కొంతమంది పత్రిక విలేకరులను మాఫియా చేస్తున్న అరాచకాలను రాయకుండా ఆరోపణలు దండుగా వెల్లువెత్తుతున్న ఆరోపణలు నేటికీ ఉన్నాయి. గత ప్రభుత్వంలో అప్పుడు ఇప్పుడు విలేఖరిగా పనిచేస్తున్న ఆ విలేఖరి నేటికీ ఆ ప్రధాన మాఫియా నాయకుడితో సత్సంబంధాలు నెలకొంటూ అందిన కాడికి దోచేస్తున్నాడని అతనిపై ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి. ర్యాలంపాడు సుల్తానాపురం గ్రామానికి చెందిన మాఫియా ఇచ్చే లంచాలకు అలవాటు పడిన ఓ ప్రధాన పత్రిక విలేఖరి తన ఆలోచనలతో అలంపూర్ లోని తన అనుచరులతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకొని కిందిస్థాయి విలేకరులకు పావలా ఇచ్చి మాఫియా నాయకులతో వేల రూపాయలు వసూలు చేస్తున్నాడని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి.

- అధికారుల కళ్ళు మూసి దందాను నడిపిస్తున్న మాఫియా నాయకుడు... తమ ఆవడాలకు ఎవరు అడ్డు అదుపు లేకుండా ఉండాలని ర్యాలంపాడు సుల్తానాపురం గ్రామానికి చెందిన ఇసుక మాఫియా ఓ దందా నాయకుడు అధికారుల కళ్ళు మూసి అధికారులకు తెలియకుండా రాత్రి సమయంలో తుంగభద్ర నది నుండి అక్రమంగా తీసుకొని తరలిస్తూ మూడు పూవులు ఆరు కాయలుగా తమ ఆగడాలను ఏర్పాటు చేసుకొని లక్షల రూపాయలే సంపాదన ఎంచుకొని ముందుకు కొనసాగిస్తున్నాడు. రాత్రి 11 గంటల సమయంలో ఈ మాఫియా నాయకుడు అల్లంపూర్ లోని ముఠా నాయకుడుతో సంబంధాలు ఏర్పాటు చేసుకొని అల్లంపూర్ లోనే ఉన్న ఆ ముఠా నాయకుడి కారును హరిత టూరిజం నుండి తుంగభద్రా నది వరకు కారులో ముఠా నాయకుడుతో తిరుగుతూ యదేచ్ఛగా ఎలాంటి అనుమతులు లేకుండా తుంగభద్రా నది నుండి ఇసుకను రాత్రి సమయంలో తరలిస్తున్నారు. ఇలాంటి అధికారులైన రాత్రి సమయంలో తుంగభద్ర నదిలోకి రాకుండగా గట్టి ప్రణాళికను ఏర్పాటు చేసుకొని తుంగభద్రా నదిలో ఉన్న ఇసుకను అక్రమంగా దోచేస్తున్న నాయకులపై జిల్లా అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు చర్చించుకుంటున్నారు.

ు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు.. జిల్లా ఎస్పీ రీతియాజ్.. శనివారం వార్షిక విలేకరుల సమావేశం లో జోగులాంబ గద్వాల జిల్లాలోని జరిగిన విలేకరుల సమావేశంలో అక్రమంగా జిల్లాలో జరుగుతున్న ఇసుక మాఫియా పై ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ రీతిగా అన్నారు. అధికారుల అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేస్తామని అన్నారు. మైనింగ్ అధికారులతో దాడులు నిర్వహిస్తాం.. తాసిల్దార్ మంజుల... తుంగభద్ర నదులు ప్రతిరోజు రాత్రి సమయంలో ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు అనే సమాచారం ఉన్నది ఈ విషయమై జిల్లా మైనింగ్ అధికారులతో ఇకమీదట రాత్రి సమయంలో దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తాం. ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు.

## మాంటిస్సోరి లో ఘనంగా జరిగిన ఫన్ గేమ్స్ మ్యాజిక్ షో ప్రోగ్రామ్ వేడుకలు









**అలంపూర్ మేజర్ న్యూస్ :** స్థానిక అలంపూర్ మాంటిస్సోరి పాఠశాలలో వింటర్ ఫస్ట్ వేడుకలలో భాగంగా మూడవరోజు ఫన్ గేమ్స్,మ్యాజిక్ షో ప్రోగ్రాములు నిర్వహించబడినవి..ఈ కార్యక్రమమును ప్రిన్సిపల్ శ్రీమతి పి .నాగలక్ష్మీ గారు,కె.యన్.వి. రవిప్రకాశ్ గారు ఉదయం ప్రార్థనా గేయం తో ప్రారంభించారు.ఉదయం జరిగిన ఫన్ గేమ్స్ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి.నాగలక్ష్మి గారు, పాఠశాల డైరెక్టర్ కె. యన్. వి. రవి ప్రకాశ్ గారు రిబ్బన్ కటింగ్ చేసి వేడుకలను ఎంతో ఘనంగా ఢంకా నాదంతో ప్రారంభించారు. విద్యార్థిని, విద్యార్థులకు. వినోదంతో పాటు, విజ్ఞానాన్ని,ఆహ్లాదాన్ని విద్యార్థులలో నింపే విధంగా మూడు భాగాలలో ఫన్ స్టాల్స్ ని ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఫన్ గేమ్స్ ను ఆడి ఎంతో సంతోషించారు. సాయంత్రం విద్యార్థుల కోసం మ్యాజిక్ షో మరియు డ్యాన్సింగ్ డాలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకలో భాగంగా మేజీషియన్ చాంద్ భాషా అనే మేజీషియన్ ఎంతో అద్భుతంగా విద్యార్థులందరి ముందు మనసును ఉల్లాసపరిచే విధంగా ఎంతో చక్కని మ్యాజిక్ షో ను ప్రదర్శించి విద్యార్థి,విద్యార్థినుల ను ఆకట్టుకున్నారు ఆ తర్వాత హైదరాబాద్ నుంచి వచ్చిన చరణ్ అనే డాన్సర్ డాన్సింగ్ డాలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి. నాగలక్ష్మి గారు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా మనసును ఆహ్లాదపరిచే ఇలాంటి వేడుకలో విద్యార్థులు పాల్గొనడం వలన విద్యార్థుల విద్యాభ్యాసంలో ఎటువంటి మానసిక ఒత్తిడికి లోను కారని విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడారు.ఈ కార్యక్రమాన్ని ఎంతో విజయవంతం చేసిన విద్యార్థులను ,ఉపాధ్యాయులను డైరెక్టర్ కె.యన్.వి. రవి ప్రకాశ్ గారు, ప్రధానోపాధ్యాయురాలు పి నాగలక్ష్మి అభినందించారు.ఈ కార్యక్రమం జాతీయ గీతాలాపనతో ముగిసింది.

# తిరుగులేని శక్తిగా అంబేద్కర్ సంఘంను తయారు చేస్తా

## కీసర మండల నూతన అంబేద్కర్ సంఘ అధ్యక్షుడిగా కొమ్ము సుదర్శన్ నియామకం



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ః కీసర మండల అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షుడుగా కొమ్ము సుదర్శన్ ఏకగ్రీవంగాఎన్నికయ్యారు. ఆదివారం కీసర దాయర మల్లన్న ఆలయం వద్ద మండల అంబేద్కర్ సంఘం సమావేశమైంది. మండల అధ్యక్షుడు మొరుగు రవీందర్, ప్రధాన కార్యదర్శి దాయర శ్రీనివాస్ అధ్వర్యంలో జరిగిన నూతన మండల కమిటీ ఎన్నిక జరుగగా మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి సంఘం సభ్యులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

నూతన అంబేద్కర్ సంఘం సభ్యులు...

మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా కొమ్ము సుదర్శన్ కాగ ఉపాధ్యక్షుడుగా బక్కాని కుమార్ జె కె, పర్నంది వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, కోశాధికారిగా కాసుకుంట శ్యామ్,సంయుక్త కార్యదర్శులుగా: మొరుగు నవీన్, కంచెమిది సంతోష్, కట్ట శంకరయ్య, గంగి సుధాకర్, దాయార ఐలయ్య, బత్తుల ఆంజనేయులు లను ఎన్నుకున్నారు.

తిరుగులేని శక్తిగా అంబేద్కర్ సంఘం తయారు చేస్తా..... కీసర మండలం అంబేద్కర్ సంఘం చేసే కార్యక్రమాలు జిల్లాలోనే ఆదర్శవంతంగా వుంటాయని అందుకు తగ్గట్టుగానే కమిటీ నిర్ణయాలు వుంటాయని నూతన అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్ పేర్కొన్నారు. 100వారాలు పూర్తిచేసుకున్న జ్ఞానమాల కొనసాగింపు ఉంటుందని తెలియజేశారు. సమావేశంలో చొక్కాపురం శ్రీరాములు, మంచాల పెంటయ్య, రాజలింగం స్వామి, గోధుమ కుంట ఎంపీటీసీ ప్రవీణ్, మాజి ఎంపీటీసీ మల్లేష్, మాజి సర్పంచ్ గంగి మల్లేష్,గరుగుల అండాలు మల్లేష్, ఆంజనేయులు, మాజీ అధ్యక్షుడు రవీందర్, కార్యదర్శి దాయర శ్రీనివాస్ బొడ శ్రీనివాస్ చినింగని బల రాజ్ బంటు శ్రీనివాస్ బొల్లి వీరేశం గొరంటి ప్రవీణ్ మరియు మండల వివిధ గ్రామ అధ్యక్షులు, కుల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# పీఆర్టియు 2024 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ః

పీఆర్టీయూ టీఎస్ మేడ్చల్ జిల్లా శాఖ నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఆదివారం జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కీసరగుట్ట లో సంఘం రాష్ట్ర అద్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అథిగా హాజరై, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి, కీసర గుట్ట దేవస్థానం ఛైర్మన్ తటాకం రమేష్ శర్మ ల కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించి, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...పీఆర్టియు టీఎస్ ఎల్లప్పుడూ ఉపాధ్యాయుల పక్షపాతిగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ఏదైనా సంఘం తనదైన శైలీ లో పనిచేసి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం పనిచేసి, మెప్పు పొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శశిధర్ శర్మ, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, స్థానిక కీసర మండల అధ్యక్షులు జేపీఆర్ విట్టల్, ప్రధాన కార్యదర్శి చీర యాదగిరి, మేడ్చల్ జిల్లాలోని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర జిల్లా బాధ్యులు మండల బాధ్యులు పాల్గొన్నారు.



# పెళ్లి కోసం ఆర్థిక సహాయం



మర్పల్లి,మేజర్న్యూస్(డిసెంబర్31)ఃవికారాబాద్ మున్సిపల్ పరిధి లోని గంగారం కుచెందిన ఎండి మోయిజ్ తన కూతురు పెళ్లి చేయడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యు.రవీందర్ గారి ద్వారా తెలుసుకున్న ఎస్కెఆర్ ట్రస్ట్ చైర్మన్ మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎస్.కొండల్ రెడ్డి,పట్లూర్ ఎంపిటిసి స్వప్న సురేశ్ లు వారికి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.... మోయిజ్ పరిస్థితి చెప్పిన వెంటనే ఆర్థిక సహాయం చేసిన కొండల్ రెడ్డి,సురేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# రౌడీలు, పాత నేరస్తులపై నిఘా ఉంచాలి

- గ్రామాలలో గస్తీ ముమ్మరం చేయాలి
- కరణ్ కోట్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ
- తాండూరు డీఎస్పీ జీ. శేఖర్ గౌడ్




తాండూరు రూరల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ః గ్రామాల్లో గస్తీ ముమ్మరం చేసి శాంతిభద్రతలను పరిరక్షించాలని తాండూరు డి.ఎస్.పి జీ. శేఖర్ గౌడ్ అన్నారు. ఆదివారంకరణ్ కోట్ పోలీస్టేషన్ సందర్శించారు. పోలీస్టేషన్లో పలు రికార్డులను, పెండింగ్ కేసుల రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ పోలీసులు గ్రామాల ప్రజలతో తత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. పోలీస్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. గ్రామాల్లో గస్తీ ముమ్మరంగా చేపట్టాలన్నారు. పాత నేరస్తులు,రౌడీ షీటర్లు, పాత నేరస్తులపై నిఘా ఉంచాలన్నారు. పెండింగ్ కేసులను పరిష్కరించి నేరస్తులకు శిక్ష పడే విధంగా దృష్టిసారించాలన్నారు. ప్రజలు ఎవ్వరు నేరాలకు పాల్పడకుండా, చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రాంబాబు, ఎస్ఐ మధుసూధన్ రెడ్డి, ఎస్సై విమల సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లన్నను దర్శించుకున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ః మల్లన్న దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చారు. ఇవాళ శ్రీ మల్లికార్జున స్వామిని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు తాండూర్ రూరల్ మేజర్ న్యూస్తాండూర్ మండలం గౌతాపూర్ గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రెండు రోజులపాటు శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలలో ఘనంగా నిర్వహిస్తారు ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాండూర్ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పాడి పంటలు బాగా పండాలని ఆ స్వామి వారిని కోరుకున్నారు అదేవిధంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు శ్రీ మల్లికార్జున దేవస్థానానికి సిసి రోడ్డు నిర్మాణం కాంపౌండ్ వాల్ కు ఎమ్మెల్యే నిధుల నుండి డబ్బులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాండూరు మండల అధ్యక్షులు జన్నే నాగప్ప, గ్రామ పెద్దలు పటేల్ రామ్ రెడ్డి, పూజారి చంద్రస్వామి, రామ్ చంద్రారెడ్డి, రాసనం వెంకటరెడ్డి, జన్ని మహేష్ కుమార్, పటేల్ జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిఏసిఎస్సి చైర్మన్ రవీందర్ గౌడ్, వడ్డే శ్రీనివాస్, బాలాజీ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్, చేరికర్ జనార్దన్ రెడ్డి, రాసనం మల్ రెడ్డి, తాండూర్ మండల పార్టీ జగదీష్, సాయిపూర్ బాల్ రెడ్డి పూజారి చంద్ర స్వామి, పల్లె వెంకటయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు మల్లేశం, శివరాజ్, వినయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో జూపల్లి



**వీపనగండ్ల (మేజర్ న్యూస్) :** వీపనగండ్ల లో ఆదివారం జరిగిన సంగనామాని వారి వివాహ వేడుకకు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై నూతన వదు వరులు మమత దేవాశంకర్ లను అక్షింతలు వేసి జూపల్లి ఆశీర్వదించారు. వరుని తల్లిదండ్రులు కృష్ణమ్మ కృష్ణయ్యల ఆహ్వానం మేరకు జూపల్లి వివాహ వేడుకకు హాజరయ్యారు.

## క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

**మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్**



క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. ఆదివారం కల్వకుర్తి మండలం జేపీ నగర్ లోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో జిల్లా కబడ్డి అసోసియేషన్ అధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా జూనియర్ బాలబాలికల కబడ్డి జట్టు ఎంపికలు నిర్వహించడం జరిగింది. జిల్లా నలుమూలల నుంచి 120 మంది క్రీడాకారులు హాజరు అయ్యారు. ప్రతిభ కనబరిచిన ఇరు జట్లకు 24మంది క్రీడా కారులను ఎంపిక చేయడం జరిగింది. ఎంపిక అయిన క్రీడాకారులు జనవరి 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో జరగనున్న 49వ తెలంగాణ రాష్ట్ర స్థాయి చా%శీ%పియన్ షిప్ లో పాల్గొంటారని కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జనార్దన్ రెడ్డి, యాదయ్య గౌడ్ లు తెలిపారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, దేశ వ్యాప్తంగా కబడ్డి ఆటకు వున్న ఆదరణను దృష్టిలో వుంచుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పోర్ట్స్ కోటలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని అన్నారు. క్రీడాకారులకు తనవంతు సహాయసహకారం ఎల్లవేళలా వుంటుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ హమ్లి హన్మనాయక్, లక్ష్మిచిన్న రాంరెడ్డి, కల్వకుర్తి మండల మాజీ ఉపాధ్యక్షులు బొమ్ము ఆంజనేయులు, అసోసియేషన్ ఉపాధ్యక్షులు ప్రసాద్, ఇన్కం టాక్స్ డిపార్ట్మెంట్ క్రీడాకారుడు హేమంత్, అసోసియేషన్ సభ్యులు ప్రకాష్, మోహన్ లాల్, రమేష్, భారతి, రామన్ గౌడ్, శంశిర్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజేందర్ , కృష్ణవేణి, మమత, సునీత, నేషనల్ క్రీడాకారులు అంజి, గణేష్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన – మంత్రి జూపల్లి కృష్ణారావు.



**మేజర్ న్యూస్:** చిన్నంబావి మండలం పెద్దదగడ గ్రామానికి మొదటి సారి విచ్చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు,కి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.గ్రామ చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ జెండా ను ఆవిష్కరించారు.అనంతరం ఆయన గ్రామం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామీ వారి ని దర్శించుకున్నారు.అనంతరం మంత్రి నీ ఆలయ అర్చకులు శాలువా తో ఘనం గా సత్కరించారు.అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ ఇచ్చిన గ్రామ ప్రజల అభిమానాన్ని ఎన్నటికీ మరువలేను అని ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు ఉన్న అన్ని విధాలుగా అండగ వుంటు ప్రజలకు నిత్యం అందు బాటులో ఉంటానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్,గ్రామ సర్పంచ్ సురేందర్ సింగ్,ఎంపీటీసీ పుష్పవతి,కొల్లాపూర్ మార్కెట్ యాడ్ మాజీ ఛైర్మన్ రామచంద్ర రెడ్డి,ఉమ్మడి మండల మాజీ జెడ్పీటీసీ కృష్ణ ప్రసాద్ యాదవ్,మండల సీనియర్ నాయకులు బిచుపల్లి యాదవ్,గ్రామ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్,వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# కలకత్తా సమావేశానికి హాజరైన టీఎన్జీఓ సంఘం నేతలు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కలకత్తాలో 28,29,30,తేదీలలో జరిగిన మూడు రోజుల ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయస్థాయి సమావేశాలకు టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ టీఎన్జీవో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బవాండ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా టీఎన్జీఓ ల సంఘం నేతలు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశాలకు సుమారుగా 29 రాష్ట్రాల ప్రతినిధులు తెలంగాణ రాష్ట్రం నుండి 33 జిల్లాల టీఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో జాతీయస్థాయి సమస్యలైనటువంటి సిపిఎస్ విధానాము యొక్క రద్దు, పిఎఫ్ ఆర్ డి ఏ చట్టం రద్దు ,కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల యొక్క రెగ్యులరైజేషన్, ఇన్కమ్ టాక్స్ పరిధి పది లక్షలకు పెంచాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని ఇట్టి తీర్మానాలను ఏకవాక్య తీర్మానంగా ప్రవేశపెట్టిన జాతీయ నాయకులకు రాష్ట్రస్థాయి, జిల్లాల అధ్యక్షులు అందరూ ఆమోదం తెలపడం జరిగింది. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బవాండ్ల వెంకటేష్, కోశాధికారి శరిఫద్దీన్, పబ్లిక్ సెక్రెటరీ సురేష్ కుమార్ ,కొల్లాపూర్ డివిజన్ యూనిట్ టీఎన్జీవో అధ్యక్షులు జీకే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ సెంట్రల్ టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ ను ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించినందుకు నాగర్కర్నూల్ జిల్లా టీఎన్జీవో ప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

# కష్టకాలములో పార్టీకి అండగా నిలబడుదాం

- ప్రజలకు జవాబదారీగా,బాధ్యతగా పనిచేద్దాం.
- మిగిలిపోయిన రోడ్ల విస్తరణ పనులను యుద్ధప్రాతిపాదికన పూర్తి చేయాలి.
- పట్టణాభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీమంత్రి.



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కష్ట కాలంలో పార్టీ కి అండగా నిలబడాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బీఆర్ఎస్ కౌన్సిలర్ల ను కోరారు. ఆదివారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తన నివాస గృహంలో బీఆర్ ఎస్ పార్టీ చెందిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మనం మంజూరు చేయించిన నిధులు వినియోగిస్తూ అభివృద్ధి కొనసాగే విధంగా కౌన్సిల్ కృషి చేయాలని ఆయన కోరారు. ప్రజలు మనకు అండగా నిలుస్తూ కేవలం 1.7శాతం ఓట్లతో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని ఆయన చెప్పారు. ఎవ్వరు కూడా నిరాశ, నిస్పృహలకు తావు లేకుండా రెట్టింపు ఉత్సాహంతో ప్రజా సేవకు అంకితం కావాలన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తూ పార్టీ ప్రతిష్ట కోసం అహర్నిశలు కృషి చేద్దామన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపాల్ ఛైర్మెన్ గట్టు యాదవ్, , వైస్ చైర్మన్ వా కిటి శ్రీధర్,పార్టీ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్,మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ,బండారు.కృష్ణ, భువనేశ్వరి,పి.మహేష్,పాకనాటి.కృష్ణ,కంచె.రవి,నక్క. నాగన్న యాదవ్, రాములు, జంపన్న, బాషా నాయక్,నాయకులు ఉంగ్లం . తిరుమల్, కృష్ణ, ప్రేమ్ నాథ్ రెడ్డి, రమేష్ నాయక్, వినోద్, రహీమ్, గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కోదండ రామస్వామి ఆలయానికి చేరిన అయోధ్య అక్షింతలు

- ప్రతి ఇంటికి అయోధ్యలో పూజింపబడిన అక్షింతలు చేరాలి
- జిల్లా భౌద్ధిక్ ప్రముఖ్ సంగిశెట్టి చంద్రశేఖర్





**లింగాల, మేజర్ న్యూస్:** శ్రీరామ జన్మభూమి అయోధ్యలో బాల రాముడి మందిరంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పూజలో నిర్వహించిన అక్షంతలు లోక కళ్యాణర్థం దేశవ్యాప్తంగా పంచేందుకు శ్రీకారం చుట్టారని అందులో భాగంగానే ప్రతి గ్రామానికి తద్వారా ప్రతి ఇంటికి వితరణ చేరాలని జిల్లా బౌద్ధిక్ ప్రమోద్ సంగిశెట్టి చంద్రశేఖర్ తెలిపారు ఆదివారం అయోధ్య రామ మందిరం నుండి వచ్చిన అక్షింతలకు లింగాలలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఉంచగా ఆలయ ప్రధాన అర్చకులు రామాచార్యులు ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం మండలంలోని వివిధ గ్రామాల ప్రతినిధులకు రక్షింతలను వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముడి జన్మస్థనమైన అయోధ్యలో ప్రపంచంలోనే అత్యంత సుందరమైన అద్భుతమైన కళాత్మకంగా నిర్మించిన ఆలయంలో జనవరి 23న బాల రాముడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించి ఈ మందిరంలో సామాన్య భక్తుల దర్శనానికి అనుమతించనున్నట్టు తెలిపారు. అయోధ్య లో ఆలయ నిర్మాణ ప్రారంభం నుంచి దేశంలో ప్రతి ఒక్కరిని ఈ క్రతువులో భాగం చేస్తున్నారని దేశం నలుమూలల నుంచి శ్రీరామ పేరుతో చేరిన ఇటుకలను ఆలయ నిర్మాణానికి ఉపయోగించగా ఇప్పుడు అక్కడ పూజలు నిర్వహించిన అక్షింతలు దేశవ్యాప్తంగా పంచుతున్నారని తెలిపారు పసుపు నెయ్యి పూసిన అక్షింతలతో రాముడికి పూజ చేయడం జరిగిందని అట్టి విశిష్టమైన అక్షింతలు ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వితరణ కార్యక్రమంలో తెల్కపల్లి ఖండ సభ్యులు రాయవరం శ్రీ బొల్లెపోగుల మద్దిలేటి,ఖండ కార్యవహా, శ్రీ అరజిల్లేల రవికుమార్ ఖండ ప్రచార ప్రముఖ్, శ్రీ కేతావత్ శివనందన్ ఖండ భౌద్దిక్ ప్రముఖ్, శ్రీ మూడవత్ శ్రీనివాసులు ఖండ సేవా ప్రముఖ్, వివిధ క్షేత్రల నుండి లింగాల విశ్వహిందూ పరిషత్ సభ్యులు భోజ్య నాయక్, పుట్టొజు మురళి, విష్ణు మరియు స్వయం సేవక్ కార్యకర్తలు కొత్తకుంటపల్లి స్వామి, చెన్నంపల్లి సైదులు, సూరపూర్ సాయి, వెంకటేష్, ధారారం లావుద్య శ్రీను, అప్పాయిపల్లి సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటం

**- ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు ఏర్పుల తరంగ్ - మండల కేంద్రంలో ఘనంగా ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31) : విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు ఏర్పుల తరంగ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు ఏర్పుల తరంగ్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధ్యయనం పోరాటం అనే నినాదంతో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాల కోసం ఎస్ఎఫ్ఐ 1970లో ఏర్పడి విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. దేశంలో అందరికీ సమానమైన విద్య, సమానమైన హక్కులను, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎస్ఎఫ్ఐ సంఘం పోరాటం చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన విద్యా విధానంతో అందరికీ నష్టం ఉందన్నారు. చదువుతూ పోరాడు, చదువుకై పోరాడు అనే నినాదంతో వాటి లక్ష్య సాధనకై పోరాడుతామని శాస్త్రీయమైన విద్యా విధానం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రాజేష్, దినాకర్, టిల్లు, వంశీ విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**-మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు -12 తర్వాత రోడ్లపై ఎవరు ఉండొద్దు -సీఐ లక్ష్మారెడ్డి**

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 31) ః

న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు ప్రభుత్వం విధించిన నియమనిబంధనలు పాటించి న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని సూచించారు. మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపితే, బైక్‌లపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ కేరింతలు కొడుతూ తోటి వారికి ఇబ్బంది కలిగిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రి 12గంటల తర్వాత రోడ్లపై కేక్‌లు కట్ చేసిన, డీజేలు పెట్టి డ్యాన్సులు చేసిన, మద్యం సీసాలతో బహిరంగంగా తాగుతూ కనిపించినా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ఆస్తులను కానీ, ప్రజల ఆస్తులని కానీ ధ్వంసం చేస్తే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు నష్టపరిహారం కట్టాల్సి ఉంటుందన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పే క్రమంలో అసభ్య సందేశాలు, ఆసభ్య పోటోలు, ఆసభ్య ఆడియోలు పంపినా సహించేది లేదన్నారు. రాత్రి 12గంటల తర్వాత వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో కుటుంబ సమేతంగా ఇళ్లలోనే న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఒక్కరోజు ఆనందానికి భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దన్నారు. న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలందరూ సహకరించాలన్నారు.



# బాలుడు అదృశ్యం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 31) ః బాలుడు అదృశ్యమైన సంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. చేవెళ్ల మండలం పామెన గ్రామానికి చెందిన షాబాద్ పద్మమ్మ కుమారుడు శివ చేవెళ్ల ఆదర్శ పాఠశాల 8వ తరగతి చదువుతున్నాడు. శనివారం ఉదయం పాఠశాలకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చాడు. 5గంటలకు నుంచి శివ కనపడటం లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. శివ కోసం కుటుంబ సభ్యులు తెలిసిన వారి వద్ద వెతికిన ఆచూకీ లభించలేదు. గతంలో కూడా శివ ఇంటి నుంచి వెళ్లిపోయడని గ్రామస్థులు తెలిపారు. తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మాజీ సర్పంచ్ ఆరోగ్యంతో మృతి



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31): మండల పరిధిలోని నేదునూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సిపిఎం సీనియర్ నాయకులు బద్దుల మల్లయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. సిపిఎం నాయకులు మల్లయ్య భౌతికకాయానికి నివాళులర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రామచందర్,ఏ. కుమార్ సీనియర్ పాత్రికేయులు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# కాలంపై గెలుపు మీదే!!

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ప్రవాహానికి కట్టలు కట్టి సంబరపడ్తాం! కాలం ప్రవాహానికి 'చత్రాలు' బిగించి 'హ్యాపీ న్యూ ఇయర్'అంటూ పండుగ చేస్తాం.కాలం నిత్యయవ్వని కదా.తాజా కదా. ప్రణాళికలు వేసుకుని గమ్యాలను ముద్దాడేందుకు కాలనియమం పెట్టుకుంటాం.కానీ ఏదైనా ఆ క్షణంలోనే మొదలు పెట్టాలి.కాలం ఎవరికోసమో ఆగదు కదా.అప్పుడే ఓ యేడాది చుట్టివచ్చింది కాలమంటే 'అవునా' అని ఆశ్చర్యపోతాం.అనంతంగా ఉన్నప్పుడు ఏదీ మనకు కొత్తగా అన్పించదు. స్ఫూర్తినివ్వదు.భళ్ళున తెల్లారిన రోజును చూసి చిన్నపిల్లాడిలా విస్మయం కాము.ఓ సెల్ఫీనో,కెమెరాలోనో,ఇంటి కిటికీలోనో దృశ్యాలను బంధించి జ్ఞాపకాలుగా మాల కట్టుకుంటాం.మూసలోకి వొంచి ప్రతిదాన్ని ప్రమాణీకరించుకుంటాం.మన హృదయం చిన్నది కదా..అందుకేనేమోదేన్నీ 'పెద్ద'గా ఉన్నప్పుడు మనసుకోకి ఇంకదు! 'జనవరి 1' మైలురాయి పెట్టుకుంటేగాని శుభాకాంక్షలు వెల్లువెత్తవు! ప్రతిక్షణంపుట్టే కాలం మనం తేరుకునేలోపే 'మాయలేడీ'లా గంతులేస్తూ పోతుంది. మాయమవుతుంది.ఎప్పుడూ మనసు తేటగా ఉండదు.వెంటపడే ఉద్యోగాలు,చదువులు,ప్రేమలు ,పనులు బాధ్యతలు మనసును నిశ్చలంగా ఉంచవు.

## అయ్యప్ప స్వాముల శబరిమల యాత్ర జయప్రదం కావాలి

**బిజెపి మహేశ్వరం ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్**



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 31); గురు స్వాముల ఆశీర్వాదం తీసుకొని, అయ్యప్ప స్వాముల శబరిమల యాత్ర జయప్రదం కావాలని అందెల శ్రీరాములు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ కార్పొరేషన్ నాదర్గుల్ సహా పలుచోట్ల జరిగిన అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం ఇరుముడి కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చేవెళ్ల పార్లమెంటు సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్ పాల్గొని అయ్యప్ప స్వాముల శబరిమల యాత్ర దిగ్విజయం కావాలని ఆకాంక్షించారు. అంతకుముందు ఆయన గురు స్వాముల ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వాముల కుటుంబ సభ్యులు కాలనీవాసులు స్వచ్ఛందంగా అయ్యప్ప దిగ్విజయంగా సాగాలని కోరుకున్నారు.

## బడంగ్ పేట్ బంజారా అసోసియేషన్ నూతన కమిటీ ఎంపిక



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 31); బడంగ్ పేట్ బంజారా అసోసియేషన్ ఎన్నికల్లో నూతన కమిటీని ఎన్నుకున్నారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ బంజారా అసోసియేషన్ ఎన్నికలు ఇటీవల నిర్వహించారు. బంజారా అధ్యక్షులుగా వర్త్యావత్ రాజేష్ నాయక్, జనరల్ సెక్రటరీగా ఆంగోత్ రాందాస్ నాయక్, ఉపాధ్యక్షులుగా భాజీ సింగ్ నాయక్, సినిమా నాయక్, కోశాధికారిగా నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీగా రాము ఎన్నిక కావడం జరిగిందన్నారు. నూతనంగా ఏర్పడిన కమిటీకి పాత కమిటీ ధన్యవాదాలు తెలుపుతూ వచ్చే రెండు సంవత్సరాల కాలంలో బంజారా కమ్యూనిటీకి మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాజేష్ మాట్లాడుతూ... బడంగ్ పేట్ లో మన జాతి సమస్యలను పరిష్కరించి అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుతామని హామీ ఇచ్చారు. ఎన్నికలు నిర్వహించిన సభ్యులు డాక్టర్ శంకర్ నాయక్, రామ్మోహన్ నాయక్ గోవర్ధన్ నాయక్ జమ్లా నాయకులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. అందర్నీ కలుపుకొని మన జాతి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఎం సీ బంజారా అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షేక్ జహంగీర్ పుట్టినరోజు వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ డిసెంబర్(31):జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ ఉపసర్పంచ్ షేక్ జహంగీర్ పుట్టినరోజు వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు.పలువురు నాయకులు, కార్యకర్తలు షేక్ జహంగీర్ కి పూలదండ వేసి, శాలువాతో సన్మానించి,కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# కళలను ప్రోత్సాహిస్తూ, కళాకారులను గుర్తించడం సంస్కార భారతి లక్ష్యం..

## సంస్కారభారతి రాష్ట్ర కార్యదర్శి సి. వేణుగోపాల్ రావు





వికారాబాద్,మేజర్‌న్యూస్(డిసెంబర్31)ః నేటి ఆధునిక సమాజంలో అంతరించిపోతున్న కళలని, కళాకారులని గుర్తించి వారిని ప్రోత్సహించడం సంస్కార భారతి లక్ష్యం అని సంస్కార భారతి తెలంగాణ ప్రాంత కార్యదర్శి సి. వేణు గోపాల్ రావు అన్నారు. ఆదివారం సంస్కార భారతిఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని సిద్ధార్థ పాఠశాలలో తబలా కళాకారుల సమ్మేళనం సంస్కార భారతి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తబాలా కళ కారులకి మార్గ దర్శనం చేయడానికి తబలా గురువులు అయినా చక్రవర్తి, ఖాన్, మంభాపూర్ శ్రీనివాస్ విచ్చేసి కళ కారుల అనుమానాలు నివృత్తి చేస్తూ, వారికీ మెలుకువలు నేర్పించారు. ఈ సందర్భంగా సంస్కార భారతి రాష్ట్ర కార్యదర్శి వేణు గోపాల్ రావు మాట్లాడుతూ అంతరించి పోతున్న నేటి సమాజం లో కళాకారులను, కళలను ప్రోత్సహించి, వాటిని కాపాడుకోవడమే సంస్కార భారతి లక్ష్యం అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది ఎన్నో రంగాల్లో నైపుణ్యం పొంది ఉన్నారని అలాంటి వారిని గుర్తించి, వారికి సరైన వేదికల ద్వారా గౌరవిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 90 మంది తబలా కళాకారులు 30 గ్రామాలలో నుండి వచ్చి స్వచ్చందంగా పాల్గొన్నారు.

# ఘనంగా సాత్విక్ జన్మదిన వేడుకలు - జిల్లా సర్వే సంఘం అధ్యక్షులు సెడ్రెక్ సుధాకర్





మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ః ఘనంగా సాత్విక్ జన్మదిన వేడుకలు నిర్వహించినట్లు జిల్లా సర్వే సంఘం అధ్యక్షులు సెడ్రెక్ సుధాకర్ తెలిపారు. మండల పరిధిలోని హెల్ప్ ఆల్ సొసైటీ అనాథ పిల్లల పాఠశాలలో జిల్లా సర్వే సంఘం అధ్యక్షులు షెడ్రెక్ సుధాకర్ పెద్ద కుమారుడు సాత్విక్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సాత్విక్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి హెల్ప్ ఆల్ సొసైటీ అనాథ పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తండ్రి బాటలో కుమారుడు స్నేహితులతో సంఘంలో ఇలా జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. జన్మదిన వేడుకలో సెల్ఫ్ హాల్ సొసైటీ ప్రిన్సిపల్ సుందర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై పోరాటం 'ఎర్రజెండా'తోనే సాధ్యం

## సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవంలో సీపీఐ నాయకులు



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 31): ప్రజా సమస్యలపై పోరాటం ఎర్రజెండా సీపీఐ పార్టీతోనే సాధ్యమని పార్టీ సీనియర్ నాయకులు ఇందనూర్ బషీర్, నియోజకవర్గ ఇంచార్జ్ ఎండీ.మహిమూద్ అన్నారు. ఆదివారం కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని చంద్రకల్ గ్రామంలో సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేసి వారు మాట్లాడారు. భారతదేశంలో ఎన్ని రంగుల జెండాలు ఉన్నా ప్రజల కోసం, ప్రజల హక్కుల కోసం, సమస్యలపై సీపీఐ పోరాటం చేస్తుందన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం ఆహర్నిషలు సీపీఐ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. పోరాటాల ద్వారా దున్నె వాడికి భూమి అని నినాదించి పేదలకు పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనత సీపీఐకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మూతుల రాజు, ఏఐవైఎఫ్ తాలూకా నాయకుడు ఎండీ.ముస్తాఫ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ.అబ్దుల్, రహీం, నాయకులు ఎర్రరాజు, అనంతమ్మ, సాయప్ప, లక్ష్మప్ప, రఫీ, సురేశ్, సోను, చాకలి గుండప్ప పాల్గొన్నారు.

# దళితుల ఆత్మగౌరవ విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలి



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 31): భీమా కోరేగావ్ 206వ శౌర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్ నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు నిర్వహించే దళితుల ఆత్మగౌరవ విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలని తెలంగాణఉద్యమకారుల ఐక్యవేదిక వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ మార్టిస్ కమిటీ సభ్యుడు కోస్గి దస్తప్ప తెలిపారు. ఆదివారం స్థానిక ఐబీలో వారు విలేకరులతో మాట్లాడుతూ 1818 సంవత్సరం, జనవరి 1న రెండవ బాజీరావు ఆరాచకాలను ఎదిరించి విజయాన్ని సాధించిన దళిత మహర్ వీరుల ధైర్య సాహసాలు, వారి జీవిత చరిత్ర ముందు తరాలకు తెలియజేయాలని ఉద్దేశంతో ప్రతీ సంవత్సరం జనవరి 1న విజయోత్వ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ర్యాలీలో కొడంగల్ నియోజకవర్గంలోని దళిత, బహుజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జైభీమ్ యూత్ అధ్యక్షుడు సాయికుమార్, అంబేడ్కర్ సంఘం రావులపల్లి అధ్యక్షుడు హనుమంతు, ఉడిమేశ్వరం వెంకట్, మహేశ్, శ్రీనివాస్, అజయ్‌కుమార్, సోమేశ్వర్, అంజి, భాను, శశి తదితరులు పాల్గొన్నారు.

# పోచారం మున్సిపాలిటీ ప్రజలకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు - చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 31) : పోచారం మున్సిపాలిటీ ప్రజలకు మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. కొత్త ఆశలు, కొత్త ఆకాంక్షలతో ఉత్సాహంగా కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. పోచారం మున్సిపాలిటీ సర్వతో మాఖాభివృద్ధికి జరుగుతున్న ప్రయత్నాలు ఫలించాలని చైర్మన్ ఆకాంక్షించారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కుమ్మరి స్వామి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ఃనిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు కుమ్మరి స్వామి అన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని చాపలగూడెం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పగిడాల లక్ష్మి కుమార్తె వివాహానికి 5100 రూపాయలు సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు తనకు తోచిన ఆర్థిక సహాయం అందిస్తూనే ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గుంటి సాయిలు ,గాదె వెంకటరమణ ,గోదా శివకుమార్, చిట్టెల యాదయ్య, మంచమె?ని మల్లేష్, మంచమొని జంగయ్య, పగిడాల కృష్ణయ్య, దారమొని నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో ఉంటూ విద్యార్థులు క్రీడల్లో రాణించడం అభినందనీయం

## మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా జనరల్ సెక్రెటరీ హుస్సైని



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ఃగ్రామీణ ప్రాంతాల్లో ఉంటూ విద్యార్థులు క్రీడల్లో రాణించడం అభినందనీయమని మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎస్ ఎస్ ఎం ఎం హుస్సైని అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండలం పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో మోడల్ స్కూల్ లో జరిగిన ఫేర్వెల్ పార్టీలో ఆయన పేర్కొన్నారు. ఇటీవలే వరంగల్ లో జరిగిన బీచ్ వాలీబాల్ గవర్నమెంట్ లో పాఠశాలకు చెందిన చరణ్ అనే విద్యార్థి నేషనల్ కు సెలెక్ట్ కావడంతో విద్యార్థిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులను చదువుతోపాటు క్రీడల్లో ప్రోత్సహిస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. చరణ్ ని ఆదర్శంగా తీసుకొని మిగతా విద్యార్థులు క్రీడల్లో రాణించాలని చెప్పారు.

# మంజూరుచేసిన యూనిట్లను జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃమంజూరు చేసిన యూనిట్లను జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలని, టి.ఎస్. ఐపాస్ స్కీంకింద దరఖాస్తు చేసుకున్న యూనిట్లకు 30 రోజుల్లో అనుమతులు మంజూరు చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ టి.ఎస్. ఐపాస్ స్కీంకింద వివిధ పరిశ్రమల కోసం దరఖాస్తు చేసుకున్న వారి దరఖాసుతలు సంబంధిత శాఖలవద్ద సరైన పత్రాలు సమర్పించనందున పెండింగ్‌లో ఉన్న వాటిపై సమీక్షా నిర్వహించి వాటికి త్వరగా అనుమతులు వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి అనిరుధ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి జన్మదిన వేడుకలు ప్రతి గ్రామంలో మండల కేంద్రంలోని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పేదలకు పండ్లుపంపిణీ చేశారు.

## ప్రొఫెసర్ కోదండరాం సార్ కు విద్యాశాఖ మంత్రి ఇవ్వాలి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ ఉద్యమ రథసారథి, విద్యావేత్త , మేధావి ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత



ప్రొఫెసర్ కోదండరాం సార్ కు విద్యాశాఖ మంత్రి ఇవ్వాలని సామాజిక విద్యావేత్తలు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పదేళ్ల కెసిఆర్ పాలల్లో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిందని, ప్రభుత్వ విద్య కుదేలైపోయిందని ఇట్లాంటి తరుణంలో ప్రాథమిక విద్య,ఉన్నత విద్యా వ్యవస్థ గాడిలో పెట్టేందుకు విద్యావ్యవస్థ పైన అవగాహన ఉన్న మేధావిని విద్యాశాఖ మంత్రిగా నియమిస్తే ప్రభుత్వ విద్యను కాపాడుకోవచ్చున్నారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడిలేని గ్రామపంచాయతీ ఉండొద్దన్న లక్ష్యం నెరవేరాలంటే తెలంగాణ రాష్ట్రాన్ని విద్యాహబ్ గా తీర్చిదిద్దే సత్తా సామర్థ్యం ఉన్న ప్రొ.కోదండరాం సార్ కే ఉన్నాయని, విద్యాశాఖ మంత్రి ఇచ్చి తెలంగాణ ఆత్మగౌరవాన్ని పెంచాలని సదానందం గౌడు విజ్ఞప్తి చేశారు.

## జూలూరి రమేష్ బాబుకు ఘన సన్మానం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** హైదరాబాదులోని ఆర్యవైశ్య మహాసభ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జూలూరు రమేష్ బాబును ఘనంగా సన్మానించారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరావాది లక్ష్మీనారాయణలు శాలువాతో సత్కరించి మేమేంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆగిరు వెంకటేష్, గణేష్, కల్మీచర్ల రమేష్, శివ జగదీశ్వర్, చిగుళ్లపల్లి శ్రీధర్, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి ని సన్మానించిన రమేష్ బాబు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆదివారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో నాగర్ కర్నూల్ జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్ లను శాలువాతో సత్కరించారు, రైస్ మిల్లర్ల సమస్యలపై చర్చించారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు కల్మిచర్ల రమేష్, కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి శివ జగదీశ్వర్ తదితరులు ఉన్నారు.

# అల్లంపూర్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ

## - ఆవిష్కరించిన అల్లంపూర్ శాసనసభ్యులు విజయుడు





**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం జరిగిన ఆత్మీయ సమ్మేళనం లో బిఆర్ఎస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్ ను మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సంకాపురం రాముడు అధ్యక్షతన అల్లంపూర్ శాసన సభ్యులు విజయుడు ప్రారంభించారు. అనంతరం శాసన సభ్యులు విజయుడు మాట్లాడుతూ అల్లంపూర్ నియోజకవర్గం లోని అయిజ మండలంలో ప్రతి గ్రామానికి ప్రతి కడపకు క్యాలెండర్ చేరే విధంగా ఏర్పాటు చేసిన సంకపురం రాముడిని అభినందించారు. వాటికోసం చాలా ఏళ్లుగా కష్టపడుతున్న రాముడు ప్రస్తుతం పార్టీ క్యాలెండర్లు తీసుకురావడం మనందరం సంతోషించదగ్గ విషయం, రాష్ట్రంలో అధికారంలోకి బిఆర్ఎస్ పార్టీ లేకపోయినా మీకు చెల్లా వెంకటరమరెడ్డి మేము అండగా ఉంటామని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఎవరూ కూడా ధైర్యపడవద్దని ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని వినియోగించుకోవాలని ప్రజలకు తెలియజేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనం కేవలం మన బీఆర్ఎస్ పార్టీ కుటుంబం అంతా ఒకచోట కలుసుకొని మన ఐక్యత తెలియజెప్పడానికి నిర్వహించుకుంటున్న సమ్మేళనమని అన్నారు. అనంతరం సంకపురము రాముడు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ఎంత ఖర్చైనా నేను వెనక్కి తగ్గేది లేదని అల్లంపూర్ లో ఎలాగైతే విజయ్ గెలిపించుకున్నామో రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే నా లక్ష్యం మన లక్ష్యం అని ఆ విధంగా ప్రతిబిఆర్ఎస్ కార్యకర్త పనిచేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు , బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంత్రి జూపల్లికి వినతి



**వీపనగండ్ల (మేజర్ న్యూస్) :** తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం పూరవాస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కు ఆదివారం వీపనగండ్ల లో వినతి పత్రాన్ని అందజేశారు. ఎన్నోఏళ్లుగా కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని వారు కోరారు. నమ మాత్రపు వేతనంతో పనిచేస్తున్న మాకు జీవిత భీమా పదిలక్షలు. ఆరోగ్య భీమా ఐదులక్షలు అమలాయ్యేలా చూస్తూ మినిమం టైం స్కెల్ అమలు చేయాలి అని వారు వినతిలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీఆర్పీలు వెంకటేష్. నాగరాజు. రాములు. గోపాలు. రాజశేఖర్. గోవిందుతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండేందుకే మొదటి ప్రాధాన్యత - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ప్రజలకు అందుబాటులో ఉండేందుకే కాంగ్రెస్ పార్టీ మొదటి ప్రాధాన్యత ఇస్తుంది అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు . ఆదివారం మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 31 వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. ప్రజల సమస్యల్ని గ్రౌండ్ లేవల్ లో తెలుసుకొని వాటి పరిష్కారించేదుకు కృతనిశ్చయంతో ఉన్నాం అని ఆయన చెప్పారు. ప్రతి వార్డు లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేస్తాం అని ఆయన చెప్పారు. త్వరలో ముఖ్యమంత్రి మహబూబ్ నగర్ పర్యటన ఉంటుంది అని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి తో మాట్లాడి జిల్లాకు అధిక నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, 31 వ వార్డు ఇంచార్జ్, అసెంబ్లీ మైనారిటీ కోఆర్డినేటర్ షాఫైసల్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు ఆజ్మత్ అలి, అవేస్, పి.సాధిక్ , అబ్దుల్ అలీం, జహీర్, అలీం, ఖలీద్, ఇమ్రాన్, సమీర్, హమీద్, చోటు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మానికి ప్రతి రూపం శ్రీరాముడు - ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ : ధర్మానికి ప్రతి రూపం శ్రీరాముడు అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తూర్పు కమోన్ దగ్గర శ్రీరామ జన్మభూమి అక్షింతల శోభ యాత్ర ను ప్రారంభించి ఆయన మాట్లాడారు. శ్రీరాముడు చూపిన మార్గంలో మనందరం కలిసి నడవాలి అని ఆయన చెప్పారు. ఎన్ని కష్టాలు బాధలు ఎదురైనా ఏనాడూ ఆయన ధర్మాన్ని విస్మరించలేదు అని ఆయన తెలిపారు. భారత దేశ ఖ్యాతి ని ప్రపంచానికి చాటిచెప్పే గొప్ప ఘట్టం శ్రీ రామ మందిర నిర్మాణం అని ఆయన అన్నారు. అనంతరం భజన మండలి, విశ్వహిందూ పరిషత్ సభ్యులతో కలిసి శ్రీరాముల రథం ముందు రామ నామ సంకీర్తన లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డికె అరుణ , ఎన్ పి వెంకటేష్, మద్ది యాదిరెడ్డి , జి.చంద్రయ్య , రెబ్బ విఘ్నేష్ ,బుచ్చిరెడ్డి ,ఎ.నరేంద్ర ,బురుజు సుధాకర్ రెడ్డి, వి. లక్ష్మినారాయణ , డి. శ్రీధర్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా ప్రజలకు ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు

### - జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఉన్నత లక్ష్యాలు, ఉన్నత ఆలోచనలతో వనపర్తి జిల్లా ప్రజలు 2024 సంవత్సరంలో అడుగిడుతు వాటిని నెరవేర్చుకునే విధంగా కృషి చేయాలని ఆకాంక్షిస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు ఇష్టంగా చదువుతూ చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా అంకితభావం కనబర్చి వనపర్తి జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలపాలని కోరుతూ ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలియజేశారు.